# సాగర్ చెంత అందాల భామల పులకింత

**నందికొండ,-నవభూమి :** మిస్ వరల్డ్ 2025 పోటీల్లో పాల్గొనే ఓసియన్ గ్రూప్ -4లోని 22 దేశాలకు చెందిన అందాలభామలు బుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం బుద్ధవనాన్ని సందర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా 120 దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొంటుండగా, అందులోని ఆసియా దేశాలు ఇండియా, బంగ్లాదేశ్, కాంబోడియా, మయన్మార్, వియత్నాం, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండోనేసియా, జపాన్, కజికిస్తాన్, కిర్గికిస్తాన్, లెబెనాన్, మంగోలియా, నేపాల్, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, శ్రీలంక, టర్కీ, చైనా, థాయిలాండ్, ఆర్మేనియాకు చెందిన సుందరీమణులు బుద్ధవనానికి వచ్చారు. హైదరాబాద్ నుంచి బస్సులో రోడ్డు మార్గంలో మధ్యాహ్నం 1 గంటకు బయల్దేరి సాయంత్రం 4.55 నిమిషాలకు నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని విజయవిహార్‌కు చేరుకున్నారు. హైదరాబాద్ నుంచి నాగార్జున సాగర్ వెళ్తూ వీరు చింతపల్లి మండల పరిధిలోని తీదేడు సమీపంలో గల వెల్లంకి గేస్ట్ హౌస్‌లో సుమారు గంట సేపు అగారు. వీరికి ఐజీ సత్యనారాయణ, ప్రత్యేకాధికారి లక్ష్మి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రపవార్ పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలతో స్వాగతం పలికారు. విజయవిహార్ అతిథి గృహంలో కాసేపు విశ్రాంతి తీసుకొని



విజయవిహార్ వెనక భాగంలో కృష్ణానది అందాలతో ఫోటో షూట్ చేశారు. సుందరీమణులు సెల్ఫీలు తీసుకుంటూ అతిథి గృహం వద్ద సందడి చేశారు. అనంతరం విజయవిహార్ ముందుభాగంలో మీడియా పాయింట్‌లో ఏర్పాటు చేసిన స్టేజ్‌పై గ్రూప్ ఫోటో దిగారు.

## విద్యుత్ సంస్థల్లో ఉన్నత స్థాయి అధికారుల నుంచి కింది స్థాయి ఉద్యోగులు కార్మికుల బదిలీకి రంగం సిద్ధం





**మిర్యాలగూడ నవభూమి మే 13:-** రాష్ట్ర విద్యుత్ సంస్థలు అయిన టీజీసిపిడీసీఎల్, జెన్కో, ట్రాన్స్ కో, విద్యుత్ ఆదాయ (ఇఆర్ఓ) శాఖలలో ఉన్నత అధికారుల నుండి దిగువ స్థాయి ఉద్యోగులకు త్వరలో స్థాన చలనంకై కసరత్తు సాగుతుంది. ఇందులో భాగంగా మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ పరిధిలో సూపరింటెండింగ్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, ఫోర్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, లైన్ మెన్, అసిస్టెంట్ లైన్ మెన్, ఆర్టిసన్ కార్మికులు, ఇఆర్ఓ, ఎఇఆర్, అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, అటెండర్ కింది స్థాయి ఉద్యోగులు బదిలీ కానున్నారని తెలిసింది. గత పది సంవత్సరాలుగా బదిలీ కాకుండా ఒకే సర్కిల్, డివిజన్ లో కొనసాగుతున్న ఉద్యోగులు, కార్మికులు, అధికారులను దృష్టిలో పెట్టుకుని బదిలీల ప్రక్రియ ప్రారంభం కానున్నట్టు తెలిసింది. అనేక మంది అధికారులు, ఉద్యోగులు, కార్మికులు అనేక సంవత్సరాలుగా పదోన్నతులు పొందిన అదే డివిజన్ లో తిష్ఠ వేసి ఉంటున్నారన్న నెపంతో బదిలీలు చేస్తున్నారని తెలిసింది. బదిలీలు జరుగుతాయని తెలుసుకున్న కొంతమంది ఆందోళనకు గురవుతున్నారు. మరికొంత మంది మంచి నిర్ణయమంటున్నారు.

## మున్సిపాలిటీలో ఎన్ఎంఆర్ క్రమబద్ధీకరణ, రికార్డులు, డంపింగ్ యార్డు పరిశీలించిన మునిసిపల్ ఆర్డీ శ్రీనివాస్





**మిర్యాలగూడ నవభూమి, మే 13:-** మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఎన్ఎంఆర్ ల రెగ్యులరైజేషన్ గురించి రికార్డులను మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ జే.శ్రీనివాస్ మంగళవారం తనిఖీ చేశారు. 1999లో సుమారు 9 మంది ఎన్ఎంఆర్ కార్మికులను పర్మినెంట్ చేయడంలో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలు ఉన్నాయని, పరిశీలించి అనంతరం కార్మికుల రికార్డులు సక్రమంగా లేవని తెలిసిందన్నారు. రాష్ట్రంలో లే అవుట్ రెగ్యులరైజెషన్ స్కీంకు ఎప్రిల్ నెలలో స్పందన బాగుండటంతో పొడిగించడం జరిగిందని తెలిపారు. మిర్యాలగూడ మున్సిపల్ పని తీరు బాగుందని ఆయన తెలిపారు. అనంతరం ఆయన పట్టణ పరిధి రాంనగర్ లో ఉన్న డంపింగ్ యార్డును ఆయన పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డును రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. డంపింగ్ యార్డులో వర్మీ కంపోస్టు ఎరువు తయారు చేయాలని, చెట్లు పెంచి ఆహ్లాదకరంగా ఉంచాలని కోరారు. యార్డుకు రోడ్డు నిర్మించాలని కోరారు. ప్రస్తుతమున్న డంపింగ్ యార్డు 6 ఎకరాల్లో విస్తరించి ఉన్నదని సరిపోవడం లేదని ఆయనకు మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ వివరించారు. స్థల సేకరణ కోసం జిల్లా కలెక్టర్ కు నివేదించామని తెలిపారు. ఆయన వెంట రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, టిపిఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, జెఎఓ కల్యాణి, శంకర్, షహబాజ్ ఉన్నారు.

## పేద ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఐ కృషి

### సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు



**మిర్యాలగూడ నవభూమి మే 13:-** సిపిఐ పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యల పట్ల అనునిత్యం పనిచేస్తూ చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో చింతమల్ల రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లను పార్టీలకతీతంగా ఏమి లేని నిరుపేదలకు ఎంపిక చేసి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంచినీటి ఎద్దడి రాకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు గతంలో లాగా ఊరు బయట పశువుల కోసం తొట్లు కట్టించి పశువుల దాహం తీరే విధంగా చూడాలని వారన్నారు. సమావేశంలో సిపిఐ మండల సమితి సభ్యులు గోగుల యాదగిరి, లింగంపల్లి సైదమ్మ, వెంకటయ్య, మచ్చ శైలజ, చింతమల సుశీల, సలికంటి సైదమ్మ, మల్లమ్మ, మంద లింగయ్య, ఎం.సైదులు పాల్గొన్నారు. నూతన కార్యదర్శిగా లింగంపల్లి సైదమ్మ, సహాయ కార్యదర్శిగా చింతమల సుశీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# జిసిసి బంకుల్లో నిబంధనలు గాలికి...

◆ బంకులో కనిపించని వసతులు ◆ ఇబ్బంది పడుతున్న వినియోగదారులు ◆ బంకుపై చర్యలు తీసుకోవాలి :గాజర్ల రాజు మాదిగ







**మంగపేట,మే 13(నవ భూమి ):**మంగపేట మండలం గంపోని గూడెం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన పెట్రోల్ పంపు యాజమాన్యం నిబంధనలు గాలికి వదిలేసాశారు.బంకులో కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.రోజు రోజుకు పెట్రోల్, డిజిల్ రేట్లు పెరుగుతున్న పెట్రోల్ బంకులో వసతులు మాత్రం మేరుగవటం లేదు.వివిధ రకాల పన్నుల పేరిట కస్టమ్ టాక్స్ వసూలు చేస్తున్న ప్రభుత్వాలు.. బంకుల్లో వినియోగదారుల సౌకర్యాలపై ద్రుష్టి సాధించటం లేదు.భద్రత ప్రమాణాలు కూడా అంతంతా మాత్రంగానే ఉంటున్నాయని వినియోగదారులు వాపోతున్నారు.గాలి నింపే యంత్రాలు లేక వాహనదారులు ఇబ్బందులు జి సి సి భారత్ పెట్రోల్ బంకులో టైర్లలో గాలి నింపడానికి ఎయిర్ మెషీన్ లేక వినియోగదారులు వాపోతున్నారు. ఇందుకోసం పెట్రోల్ పంప్ డీలర్ వాహనాల్లో గాలిని నింపడానికి ఎలక్ట్రానిక్ యంత్రాన్ని, గాలిని నింపడానికి ఒక వ్యక్తిని నియమించాల్సిన అవసరం ఉంది.కాని పెట్రోల్ పంప్ యాజమాన్యం మాత్రం అదనపు ఖర్చు అని అక్కడ సిబ్బంది నియమించలేదు.అదేమిటి అని అడిగితే వారిదగ్గర సమాధానం లేదు.నాణ్యత ప్రమాణాలు అంతే వాహనదారులు పెట్రోల్ డీజిల్ నాణ్యతపై అనుమానం వస్తే తక్షణమే నివృత్తి చేసే ఉపకరణాలు అందుబాటులో ఉండాలి.నాణ్యత నిర్ధారణకు ఫిల్టర్ పేపర్,డేన్సిటి పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉంటుంది.ఏ మాత్రం అనుమానం వచ్చిన పౌరసరఫరాల శాఖ,రెవిన్యూ అధికారులకు పిర్యాదు చేయాలి.కాని వినియోగదారులకు అవగాహన లేకపోవటంతో వారి ఇష్టరాజ్యం నడుస్తుంది.అవగాహన ఉన్నవారు అడిగితే సమాధానం చెప్పడానికి నిరకరిస్తున్నారు.భద్రత చర్యలు అంతంతా మాత్రమే బంకులో భద్రత చర్యలు అంతంతా మాత్రం గానే కనిపిస్తున్నాయి.బంకులో ఇసుక బకెట్లు,అగ్నిప్రమాద నివారణ పరికరాలు అలంకార ప్రయంగానే ఉంటున్నాయి.వాహనదారులు అటునుంచి బంకు నిర్వాహకులే సెల్ ఫోన్ లో మాట్లాడుకుంటూ పెట్రోల్ పోస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ప్రధమ చికిత్స కిట్లు కూడా ఎక్కడ కనిపించటం లేదు. పేరుకే వాష్ రూమ్స్..వినియోగదారులకు,ప్రజలకు శుభ్రమైన బాత్ రూమ్స్ సౌకర్యాలు కల్పించాలి. కాని బంకు యాజమాన్యం మాత్రం అవేమి పట్టించుకోవటం లేదు అని అన్నారు. మహిళలకు, పురుషులకు వాష్ రూమ్స్ ఉండాలి. కాని ఈ బంకు యాజమాన్యం కనీసం వాష్ రూమ్స్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. అసలు బంకులో ఎక్కడ ఉన్నాయి అనేది తెలియక వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు.ముఖ్యంగా మహిళలు ఇబ్బందిపడుతున్నారు.వాష్ రూమ్స్ తో పాటు కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి షెడ్డు ఉండాలి.అవికూడా కానరావటం లేదు.కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా అమలు పరుస్తున్న స్వచ్ భారత్ కల సహకారం కాకుండా పోతుంది.పెట్రోల్ పంపు పై చర్యలు తీసుకోవాలి :గాజర్ల రాజు మాదిగ జి సి సి భారత్ పెట్రోల్ పంపు గంపోని గూడెం లో కనీస నిబంధనలు, మౌలికవసతులు పాటించటం లేదు అని ములుగు జిల్లా ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు గాజర్ల రాజు మాదిగ అన్నారు.బంకు యాజమాన్యం కేవలం దనార్జనే లక్ష్యంగా బంకు నడుపుతూ బంకులో సౌకర్యాలు గాలికొదిలేశారు.

# మ్యాక్ సొసైటీకి ఇసుక క్వారీ కేటాయించడం చట్టవిరుద్ధం

◆ పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సంఘం గిరిజనుల ఆవేదన ◆ మాకు న్యాయం చేయాలంటూ సమ్మక్క సారక్క సొసైటీ వాసుల డిమాండ్ ◆ మ్యాక్ సొసైటీ అనుమతి రద్దు పరుచాలని కోరిన గిరిజనులు ◆ హైకోర్టు ఆదేశాలను సైతం బేఖాతారు



**మంగపేట, మే 13(నవ భూమి):**శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీలేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీకి ఇసుక క్వారీ కేటాయించడం పూర్తిగా చట్టవిరుద్ధం అని పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సంఘం గిరిజనులు మంగళవారం విలేకరులసమావేశంలో డిమాండ్ చేశారు. గతం మూడు సంవత్సరాలనుండి క్వారీ పర్మిషన్ జాయింట్ సర్వే జరిపించి అన్ని అనుమతులు పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సంఘంద్వారా పొందామని వారు అన్నారు. కాని దానికి విరుద్ధంగా మా గ్రామంలో వాడగూడెం 4,వాడగూడెం 5 ఇసుక క్వారీ లకు గ్రామసభ నిర్వహించి శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీలేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీకి ఆమోదం తెలిపారు . కానీ మా సమ్మక్క సారక్క సొసైటీ జాయింట్ సర్వే చేసినప్పుడు శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీలేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీ అనేది లేదు.శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీలేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీ 23 మంది సభ్యులతో యాక్ట్ 1995 చట్టం ప్రకారం జూన్ 7వ తేదీ 2023లో స్థాపించడం జరిగింది అని వారు అన్నారు.కాని పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సంఘం లిమిటెడ్ 2010 వ సంవత్సరంలో స్థాపించి 110 సభ్యులతో అప్పటి నుండి ఇప్పటి వరకు అనగా 2025 వరకుఆడిటింగ్ చేసుకొంటు వస్తున్నామని వారు తెలియజేశారు. కానీ గ్రామ సభలో అధికారుల వైఫల్యం లేక రాజకీయ నాయకుల అండదండలతో మా సొసైటీ కి గుర్తింపు లేదని తప్పుడు ప్రచారం చేసి మమ్ములను మా సొసైటీ ని గ్రామసభలో పాల్గొనకుండా చేశారు. కావున మాకు అన్యాయం జరిగిందని హైకోర్టును ఆశ్రయించగా కోర్టు వారు మ్యాక్స్ సొసైటీని రద్దు పరచి ఇసుక క్వారీ తవ్వకాలను ఆపివేయాలని రిట్ పిటిషన్ ద్వారా అన్ని శాఖలకు కోర్టు ద్వారా నోటీసులు వచ్చిన వారి తవ్వకాలు మాత్రం ఆపడం లేదు. గిరిజనులకు ఉపాధి కోసం సొసైటీల ద్వారా ఇసుక క్వారీలకు ప్రభుత్వం అనుమతులు ఇస్తారు. కానీ ఇక్కడ మాత్రం భారీ యంత్రాలతో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక త్రవ్వకాలు జరుపుతున్నారు అని వారు వాపోయారు. దీనివల్ల మాకు మా గిరిజనులకు ఉపాధి కోల్పోయి కుటుంబాలు గడవడం కష్టంగా మారింది కావున ములుగు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలని సమ్మక్క సారక్క సొసైటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం. హైకోర్టు ద్వారా వచ్చిన ఆర్డర్ కాపీని సంబంధిత అధికారులకు అందించిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు కావున జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే గతంలో ఇచ్చిన మ్యాక్ సొసైటీ అనుమతులను రద్దుపరిచి తిరిగి మరల గ్రామసభ నిర్వహించి మా గిరిజనులకు సమ్మక్క సారక్క సొసైటీకి న్యాయం చేయగలరని కోరుచున్నాము లేనియెడల గిరిజనుల అందరం కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నావు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారక్క ఇసుక క్వారీ సొసైటీ అధ్యక్షులు అధ్యక్షులు వాసం మల్లయ్య, ఉపాధ్యక్షులు పోలబోయిన రవరాజు, మాజీ ఉపాధ్యక్షులు వాసం బుచ్చయ్య, మడి సతీష్, రాధాకృష్ణ,వాసం జమున, కల్తీ లక్ష్మి, వాసం లక్ష్మి, వాసం రజిత, మల్లికార్జున్, నరసయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు భరోసాగా పాలకుర్తి ఎమ్మెల్యే





**పాలకుర్తి నవభూమి మే 13 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో బాధిత కుటుంబాలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పాలకుర్తి మండలంలోని పలు గ్రామాలను సందర్శించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి వావిలాల గ్రామంలో అనపర్తి యకయ్య, అనపర్తి లక్ష్మీ, దొంగరి అశోక్ కుటుంబాలను, ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మంగళవారం పరామర్శించి కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే మానసికంగా అండగా ఉండటమే కాకుండా, తక్షణ ఆర్థిక సహాయం కూడా అందజేశారు.అదే విధంగా చెన్నూరు గ్రామంలో బన్నపాక కొండయ్య, బన్నపాక ఉప్పలయ్య గార్ల కుటుంబాలను పరామర్శించారు.ఆయా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి, బాధితుల సమస్యలను బహిరంగంగా పంచుకుంటూ బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అనంతరం మంచుప్పల గ్రామంలో కూజారా వీరయ్య, కక్కర్ల లచమ్మ కుటుంబాలను కలిసి ఎమ్మెల్యే , బాధిత కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకొని, కుటుంబానికి భరోసా నిస్తూ ధైర్యనిచ్చారు.వారికి తక్షణ అవసరాలకు సంబంధించిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...ప్రజల బాధలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు.ప్రజలతో నిత్యం సన్నిహితంగా ఉండాలని, వారి సమస్యలను ప్రభుత్వ స్థాయిలో ప్రాధాన్యంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.ఈ పరామర్శల కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు. ప్రజలు ఎమ్మెల్యే స్పందనను అభినందిస్తూ, వారి పట్ల ఉన్న నిబద్ధతను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణ మూర్తి, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యకాంతరావు,జిల్లా జెడ్పి కో ఆప్షన్ మెంబెర్ మహమ్మద్ మధార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదాసు హరీష్, వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మోలుగురి యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**పాలకుర్తి నవభూమి మే 13 :**జనగామ జిల్లా దేవరుప్పల మండలం మాధపురం, కడవెండి గ్రామాలలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మంగళవారం బాధిత కుటుంబాలను పరామర్శించి,ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్బంగా నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్,మాజీ మండల అధ్యక్షులు ఉప్పుల సురేష్ బాబు, మండల, ఆయా గ్రామాల



కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఊయల ప్రారంభం





**మిర్యాలగూడ నవభూమి, మే 13:-**మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని ప్రసూతి విభాగంలో ఊయల కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత మాట్లాడుతూ తల్లిదండ్రులకు భారంగా పెంచ లేని స్థితి అనిపించిన శిశువులను అనారోగ్యం కారణంగా జన్మించిన శిశువులను అలాగే శిశువులకు జన్మనిచ్చి సమాజానికి భయపడి జన్మనిచ్చిన శిశువులను ఎక్కడో చెత్తకుప్పలో కాలువల్లోనూ పడేస్తూ ఎన్నో శిశు మరణాలకు కారణాలు అవుతున్న సమయంలో అటువంటి అనర్థాలు జరగకుండా ఆపడమే ఊయల కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. శిశువులను ఉయ్యాలలో వేయడం వలన శిశువులను జిల్లా పరిధిలో గల శిశుగృహకు పంపించి శిశువు ఆలనా పాలనను చూసుకోవడం జరుగుతున్నదన్నారు. అలాగే ఎవరికైనా పిల్లలు దత్తత కావాలనుకుంటే తల్లిదండ్రులకు లీగల్ గా చట్టపరమైన దత్తత ఇవ్వడం జరుగుతుందన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసేలా అందరూ కృషిచేయాలని వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రారంభించినట్టు ఆమె తెలిపారు.కార్యక్రమంలో ఏరియా హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సమరత్ శ్రీనివాస్, చైల్డ్ ప్రొటక్షన్ కమిటీ చైర్మెన్ చింత కృష్ణయ్య, లీగల్ అడ్వైజర్ వెంకన్న, సోషల్ వర్కర్ రమణి, శిశు గృహ మేనేజర్ దుర్గా, సూపర్ వైజర్స్ ఎం.లీలాకుమారి కె.నాగమణి, నజీమబేగం మహమ్మద్ సిహెచ్.పద్మ అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి



**పాలకుర్తి నవభూమి మే 12:** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని పలు పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సోమవారం సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించి పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ సందర్బంగా పలువురు రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి క్లుప్తంగా వివరించారు.ముఖ్యంగా ధాన్యం తడిసిపోవడం వల్ల తిరస్కరణ,తూకాల్లో తేడాలు, ట్రాక్టర్లు, బస్తాలు వేచి ఉండటంతో సమయం మిగలకపోవడం,కొనుగోలు ప్రక్రియలో జాప్యంవంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.దీన్ని తీవ్రంగా పరిగణించిన యశస్విని రెడ్డి, వెంటనే జిల్లా అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలపై త్వరగా స్పందించాలని రైతులకు ఇబ్బందులు కలుగకుండా తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రతి కేంద్రంలో తాగునీరు, నీడ కోసం షెడ్లు, టోకెన్లు, వరుసలో తేడాలు లేకుండా వ్యవస్థ కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మాట్లాడుతూ..రైతులు తమ శ్రమతో పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేంతవరకూ ఎన్నో కష్టాలు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు మరింత బాధ్యతగా వ్యవహరించాలి. రైతులు ఎండలో నిలబడి ఉండే పరిస్థితి తలెత్తకుండా తగిన వసతులు ఏర్పాటు చేయాలని సూచించాం.ఎండ తీవ్రత పెరిగిన ఈ రోజుల్లో ఆరోగ్యంపై ప్రభావం పడకుండా జాగ్రతగా ఉండాలని, ప్రత్యేకించి కల్లల దగ్గర బస్తాలు ఎత్తే సమయంలో సద్రుఢమైన ఉపకరణాలు, నీటి వసతి ఉండాలని కోరాం,అని తెలిపారు.అలాగే రైతులకు కొన్ని సూచనలు చేశారు, ఎండలో ఎక్కువసేపు ఉండకుండా తగిన నీటిని తీసుకోవాలి, తలపై తలుపు లేదా తడి గంసా వాడాలి, ఎక్కువసేపు కల్లల దగ్గర పనిచేసే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మంగపేట, మే 13(నవ భూమి):**మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన బొడ్డు నాగేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా మంగళవారం గ్రామానికి చెందిన హమాలి యూనియన్ సభ్యులు నాగేష్ కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు మాల్యాల రవీందర్, గొడిశాల బాబు, గొడిశాల యాకుబ్, పగిడిపల్లి బాబు, మాల్యాల నరేష్, వేల్పుల శ్రావణ్, గొడిశాల వినయ్, గొడిశాల రఘు, ఎండి సోని, బత్తిని రాకేష్, సురేష్, రవి, ఎండి పాషా, ముత్తయ్య, ప్రేమదాస్, వరుణ్, చరణ్, రంజిత్, భాస్కర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్ బుధవారం 14,మే,2025



# గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి : వెంకట్రాములు

**వరంగల్-నవభూమి:**కార్మిక, కర్షక సంఘటిత, అసంఘటిత కార్మికుల డిమాండ్ల సాధనకై మే 20న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. మంగళవారం శివనగర్ లోని తమ్మెరభవన్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు మాట్లాడుతూ దేశంలో రైతులు, కూలీల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు.వ్యవసాయ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం, ఉపాధి కూలీలకు 200 రోజుల పని, రూ.700కూలీ, పట్టణాలలో ఉపాధి హామీ పనుల కల్పన, రైతు పంటలకు గిట్టుబాటు ధరల కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. 4 లేబర్ కోడ్స్ రద్దుచేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, కనీస వేతనం 26 వేలు, సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు స్వస్తి పలకాలని ఉద్యోగ భద్రత తదితర డిమాండ్స్ సాధనకై జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఐక్యతా శక్తిని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కపల్లి రమేష్, సిలువేరు విజయ, బి.సాయిలు, వేముల బాబు, వి.ఎల్లయ్య, సాంబలక్ష్మి, స్వరూప పాల్గొన్నారు.

# కమలాపురంలో ఘనంగా హనుమాన్ నగర సంకీర్తన



**మంగపేట, మే 13(నవ భూమి ):**ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం లోని శ్రీ రామాలయం, హనుమాన్ దేవాలయం హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో కమలాపురం లో నగర సంకీర్తన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ నగర సంకీర్తన పాత ఊరు హనుమాన్ దేవాలయం నుండి సాయి బాబా దేవాలయం మొదలుకొని గ్రామవీధులలో తిరిగి శ్రీ భక్తాంజనేయ దేవాలయం వరకు కొనసాగింది. నగర సంకీర్తనకు స్త్రీలు మంగళహారతులతో స్వాగతం పలికారు. భక్తి భావ గీతాలతో జై శ్రీరామ్ అనే నినాదాలతో వీధులు మారుమోగాయి. అంతకు ముందు ఆలయంలో అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో హనుమాన్ మాల ధరించిన హనుమాన్ భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర సంకీర్తనకు వివిధ రకాలుగా సహకరించిన దాతలకు ఆ భగవంతుని కృప కటాక్షాలు వారి కుటుంబానికి, వారికి కలగాలని కోరారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక సభకై ఎమ్మెల్యేకు ఆహ్వానం

**నియోజకవర్గ ఉద్యమ కారుల సంఘం అధ్యక్షులు మూల ప్రభాకర్ గౌడ్**



**పాలకుర్తి నవభూమి మే 13 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డిని, నియోజకవర్గ ఉద్యమ కారుల సంఘం నాయకులు మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి 25న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక సదస్సును విజయ వంతం చేయాలని ఉద్యమకారులు కోరుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసి కరపత్రం అందజేసి సభకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు మూల ప్రభాకర్ గౌడ్, జనగామ జిల్లా కన్వీనర్ పొలాస సోమయ్య,పాలకుర్తి మండల అధ్యక్షులు సింగ మహేందర్ రాజు,మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా రవి,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, దీపక్, గజ్జి సంతోష్,పాలకుర్తి మండల మాజీ ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్,యతిపతి శ్రీకాంత్,రేపాల అశోక్,అన్వేష్ ,గొట్టిముక్కల సుధాకర్ రెడ్డి,గుగ్గిళ్ళ ఎల్లయ్య, నక్క లింగయ్య యాదవ్,నిరంజన్ రెడ్డి ఎడవెల్లి దండయ్య తదితరులు కరపత్రాన్ని అందజేసి ఆహ్వానం పలికారు.

# దళితులపై చిన్న చూపు చూడడం సరికాదు

**భూపాలపల్లి జిల్లా దళిత సంఘం నాయకుడు భూపెల్లి రాజు**



**కాటారం,మే 13 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో సోమవారం రోజున పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ సంధర్భంగా దళిత నాయకుడు భూపెల్లి రాజు మాట్లాడుతూ..పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కాటారం మండలం లోని పలు కుటుంబాలను పరామర్శ కు వచ్చే విషయం స్థానిక నాయకులకు గాని,తన గెలుపుకు కృషి చేసిన దళిత నాయకుల కు గాని తెలువకుండ రావడం దారుణమని అన్నాడు.పెద్దపల్లి ఎంపీ దళితుల పై వివక్ష జరుగు తుందని పలు సందర్భాలలో బహిరంగంగానే వ్యక్తం చేశారు.కాని సోమవారం రోజున కాటారం లో పర్యటనకు వచ్చిన విషయంలో మాత్రం తన గెలుపుకు కృషి చేసిన దళిత నాయకులను,పార్టీ నాయకులను మరిచి మీ గెలుపుకు వ్యతిరేకంగా పోరాడిన నాయకులను వెంట పెట్టుకొని తిరుగడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నాడు.ఎంపీ ఎన్నికల్లో వ్యతిరేకంగా పనిచేసిన పార్టీ నాయకులతో పర్యటించడం సరికాదని,మీ గెలుపుకు ముఖ్య పాత్ర పోషించిన దళితులను ఒక దళిత నాయకుడిగా ఎంపీ స్థానంలో ఉండి చిన్న చూపు చూడడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.మీ ఎన్నికల్లో మంథని నియోజక వర్గం లోనే అత్యధిక మెజార్టీ రావడం,అలాంటి నియోజక వర్గంలో ఉన్న దళితులకు వెంట ఉంటూ వారి అభ్యున్నతికి కృషి చేయడం మరిచి పోయి విపక్ష చూపించడం సరికాదని,మళ్ళీ ఇంకో సారి ఇలా పునరావృతం కాకుండా చూసుకో వల్సిందిగా జిల్లా దళితుల పక్షాన తెలియ జేస్తున్నాం అని అన్నాడు.

# 10 రూ'ల వడ్డీ.. దయ చూపని ధనికులు

**మహాముత్తారం మే13 నవభూమి:** మహాముత్తారం మండలంలోని వివిధ గ్రామాల్లో అమాయకుల అవసరాలను ఆచూకీ తీసుకొని కొంతమంది పది రూపాయల వడ్డీకి డబ్బులు ఇచ్చి అమాయక జనాలను మోసం చేస్తున్నట్లుగా సమాచారం.. కొంతమంది డబ్బు ఉన్న ధనికులు పేదల అవసరాలను ఆసరాగా చేసుకుని 5 రూపాయల కంటే తక్కువ వడ్డీ తీసుకోకుండా 10 రూపాయల వడ్డీ తీసుకుంటూ లాభార్జనే ధ్యేయంగా అవసరం వారిది డబ్బు మాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. 10 రూ'లకు డబ్బులు తీసుకున్న బాధితులు కొంచెం సమయం ఎక్కువ అవడంతో అసలకు మళ్లీ అసలు అయి తడిసి మోపడవుతుందని బాధితులు మొత్తుకుంటున్నారు. అత్యవసర పరిస్థితిలో డబ్బులు ఇచ్చే యజమాని అవసరం చూడకుండా బాధితుల పట్ల జాలి దయ కనికరం చూపి డబ్బులు ఇవ్వాలని మేధావి వర్గం కోరుతున్నారు.

# ఇక్కత్ వస్త్రాలకు ప్రపంచ గుర్తింపు కోసమే

◆ ముఖ్యమంత్రి తాపత్రయం టూరిజం పార్కులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే13 :**ప్రపంచ సుందరిమణులతో మే 15న పోచంపల్లి లొ నిర్వహిస్తున్న చేనేత ర్యాంప్ వాక్ ద్వారా నేతన్నలకు వరం లా మారాలని ముఖ్యమంత్రి తాపత్రయంతోనే ఈ కార్యం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం పురపాలక కేంద్రంలోని టూరిజం పార్కుని అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాట్ల నిర్వహణపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేతమ్యూజియంలోన, హంపి థియేటర్ను ఆయన సందర్శించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ సుందరి పోటీలలో భాగంగా మే 15 గురువారం పోచంపల్లి టూరిజం పార్క లో 22 దేశాలను చెందిన ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనడానికి ప్రాధాన్య నిర్వహిస్తున్న పోటీదారులు పోచంపల్లి ఇక్కత్ వస్త్ర వైభవం, కళా నైపుణ్యం, తో పాటు 40 మంది మోడల్స్ తో పోచంపల్లి చేనేత వస్త్రాల ను ధరింపచేసి ఏర్పాటు చేస్తున్న ర్యాంప్ వర్క్ తిలకించడానికి అన్ని రకాల ఏర్పాట్లను పూర్తిస్థాయిలో జరుగుతున్నాయని ఆయన తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలతో పాటు తెలంగాణ టూరిజం గొప్పతనం పరిచయం చేయడానికి వారికి ఘన స్వాగతం అందించే ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా దక్షిణాఫ్రికా, నైజీరియా తోపాటు 22 దేశాలకు చెందిన అందగత్తెలు ఎక్కడికి రానున్నారని ఆయన అన్నారు. ఇందులో భాగంగా చేనేత మ్యూజియంలో ఇక్కత్ వస్త్ర వైభవాన్ని తిలకింపజేసి అనంతరం తెలంగాణలోని ఏడు జిల్లాలకు చెందినచేనేత కళాకారులు రూపొందించిన వివిధ రకాల వస్త్రాలను వారు తిలకించే విధంగా 11 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం బతుకమ్మ వైభవాన్ని చాటి చెప్పే విధంగా ప్రదర్శన అనంతరం హంపి థియేటర్లో ర్యాంప్ వాక్ నిర్వహిస్తున్నామని దానికి సంబంధించిన ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. సాయంత్రం 6 గంటలకు పోచంపల్లి చేరుకొని రాత్రి 8 20 నిమిషాల వరకు కార్యక్రమం ఉంటుందని దీన్ని విజయవంతం చేయడానికి గ్రామంలోని ప్రజలు సహకరించి మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచన చాటే విధంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు టూరిజం జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఏసీపీ మధుసూదన్ రెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, ఎమ్మార్వో నాగేశ్వరరావు, ఎంపీడీవో రాపర్తి భాస్కర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి, చౌటుప్పల్ సిఐ రాములు , మండల వైద్యాధికారి శ్రావణి, తదితరులు ఉన్నారు.



# ఇటీవలే మతమార్పిళ్లను నిరోదించాలన్న పిటిషన్ కొట్టివేసిన సుప్రీం తీర్పు పట్ల హర్షం

◆బిషప్ దుర్గం ప్రభాకర్ ◆తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు

**సూర్యాపేట టౌన్, నవభూమి ప్రతినిధి:-** 25 వ అధికరణ ప్రకారం ప్రతి వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు మత స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కురాజ్యాంగం పై ప్రతి వ్యక్తి అవగాహనా కలిగి ఉండాలిశాంతినగర్, సూర్యాపేట బేతెస్థ మినిస్ట్రీస్ క్యాంపస్ నందు తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవలే ఏప్రిల్ 8 న న్యూఢిల్లీ భారదేశంలో 18 సంవత్సరాలు నిండిన ఏ వ్యక్తి అయినా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు నని సుప్రీమ్ కోర్టుపేర్కొందని, మతమార్పిళ్లను నిరోదించాలన్న పిటిషన్ కొట్టివేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీమ్ కోర్టు తీర్పు ఇవ్వడమం పై హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు, రాజ్యాంగం తోనే దేశం అభివృద్ధి చెంద్దుదని, భారతదేశంలో పౌరులందరికీ మతస్వాతంత్ర్యపు హక్కును, అధికరణలు (ఆర్టికల్స్) 25, 26, 27, 28 ల ప్రకారం ఇవ్వబడిందనీ. ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యం సెక్యులరిజం సూత్రాలను స్థాపించుటకు ఉద్దేశించినవి. భారత రాజ్యాంగం ప్రకారం , భారతదేశంలోని అన్ని మతాలు సమానమే, ఏ మతమూ ఇతర మతంపై ప్రాధాన్యతను కలిగి లేదనీ. ప్రతి పౌరుడు తన ఇష్టానుసారం మతాన్ని అవలంబించుటకు స్వేచ్ఛ కల్పింపబడ్డాడు అనీ, పౌరులు తమ మతాలగూర్చి ఉపన్యసించవచ్చు, అవలంబించవచ్చు, మతవ్యాప్తికొరకు పాటుపడవచ్చుననీ 25 వ అధికరణ ప్రకారం ప్రతి వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు అనీ సుప్రీమ్ కోర్టు తీర్పు తేల్చి మరొకసారి చెప్పిందని అన్నారు.ఈ కార్యక్రమం లో సువార్త చర్చి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యాం ప్రసాద్, బిషప్ డా ముల్లంగి జాకబ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, గౌరవ సలహాదారులు రెవ. బొక్క ఏలీయా రాజు, పాస్టర్ రాజు ఉటుకూరి, రెవ డా పంది మార్క్,రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ కె. లాజర్, యం. రూబెన్, పి. వి. బోయాజ్, డికెన్ ఫాదర్ శ్యాగ యాకోబు, ప్రేమ్ సాగర్, కొమ్ము హెూసన్నా, బాణాల సైమన్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక కర్షక వర్గాన్ని విస్మరిస్తే ప్రభుత్వ పతనం తథ్యం

◆ 20 వ తేదీ జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చెయ్యండి◆ అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకుల పిలుపు




**సత్తుపల్లి, నవభూమి, మే 13 :**అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విశ్వశాంతి విద్యాలయంలో సమ్మె జయప్రదం కొరకు కోలికపోగు సర్వేశ్వర రావు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు , ఏఐటీయూసీ నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, టీ యు సి ఐ నాయకులు శరత్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి చలమాల విట్టల్ రావు , మాట్లాడుతూకార్మిక ,కర్షక , విద్యార్థి, నిరుద్యోగ యువత, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు, మూడు వ్యవసాయ నల్ల చట్టాలు, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అఖిలపక్ష కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సారవత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అఖిలపక్ష కార్మిక సంఘాల సంయుక్త సమావేశం లో వారు మాట్లాడుతూ కేంద్రలో బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తయింది అన్నారు. రైతాంగ, కార్మికవర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. భారత్ వెలిగిపోతుందని,అచ్చాదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలిచ్చినా ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారన్నారు. నేడు ఉద్యోగ కల్పన విషయం మరుగున పడిందన్నారు. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయన్నారు. ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111వ స్థానంలో ఉందన్నారు. మానవాభివృద్ధిలో 191 దేశాల్లో ఇండియా 132వ స్థానంలో ఉందన్నారు.హ్యాపీనెస్ ఇండెక్స్ ప్రకారం సంతోష జీవన సూచీ 2023 ప్రకారం 180 దేశాల్లో భారత్ 160 స్థానంలో ఉందన్నారు. బిజెపి నరేంద్రమోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయన్నారు.2023లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారన్నారు. 2014- 2019, 2019-2024 కాలంలో పెట్టుబడిదారులకు 14 లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేసిందన్నారు. అందులో ఒక ఎస్బిఐ నుంచే 1, 87,000 కోట్ల రూపాయలు ఉన్నాయన్నారు . 2019 - 2022 మధ్యకాలంలో 1 శాతంగా ఉన్న బడా కార్పోరేట్ల వాస్తవ ఆదాయం 30 శాతం వృద్ధి చెందిందన్నారు. పేదల వాస్తవ ఆదాయం 11 శాతం పడిపోయిందన్నారు.ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కనీవినీ ఎరుగని రీతిలో పెరిగాయన్నారు. 30 నుండి 56 శాతం వరకు పెరిగాయని వారు విశ్లేషించారు. స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటను మర్చిపోయారన్నారు. మోడీ విధానాల వల్ల మధ్య తరగతి ప్రజల జీవితాలు అతుకుల బతుకులుగా మారిందన్నారు .భారత రాజ్యాంగం లో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ నాలుగు అగ్రకులాల ఆధిపత్యాయాన్ని చలాయించుకోవడానికి చాతూర్ వర్ణ వ్యవస్థను అమలులోకి తెచ్చారన్నారు. అంటరానితనాన్ని పెంచి పోషించాలన్న కుట్రలో భాగంగా హిందూ రాజ్యస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను బిజెపి రూపంలో ముందుకు తీసుకెళ్తుందని వారు విమర్శించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన కీలకఅంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని బిజెపి మతతత్వ శక్తులు ఎప్పుడు మతం పేరుతో దేశ సమగ్రత దెబ్బతింటుందంటూ అబద్దాలను ప్రచారం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, సిఐటియు నాయకులు మట్టపర్తి సత్యనారాయణ ఎస్కే వలి , సైదా, ఆటో యూనియన్ నాయకులు యాకోబ్, మస్తాన్, రవి, ప్రవేట్ స్కూల్ బస్ డ్రైవర్ యూనియన్ నాయకులు రాము సత్యనారాయణ, భాస్కర్, జాను, హరిబాబు, ఏఐటిసి జిల్లానాయకులు సింగ్ నరసింహారావు, రామకృష్ణ , ఏబు, మధ్యాహ్నం భోజనం కార్మికులు సంధ్య కుమారి,లక్ష్మీ టి యు సి ఐ నాయకులు వెంకట్ రెడ్డి, శరత్, కుమార్ నాగేశ్వరావు రమేష్ సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ కగార్ పేరిట గిరిజనులపై దాడులను నిలిపివేయాలి

**టిజెఎస్ నాయకులు గోపగాని శంకర్ రావు**



**గుండాల మే 13 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ కార్యక్రమంకు వచ్చిన టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్ రావు మండల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మన పొరుగు రాష్ట్రమైన చత్తీస్గఢ్ లో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి ప్రజానీకాన్ని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు తీవ్రంగా ఖండిస్తున్నా కేంద్రంలోని మనువాద మతోన్మాద ప్రభుత్వం నిసిగ్గుగా మావోయిస్టుల ఏరివేత పేరుతో అనేకమంది ఆదివాసి యువకులను దారుణంగా చంపి రాజ్య హింసకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ దేశ మూలవాసులు అనాదిగా అడవిని నమ్ముకుని మూగజీవాలతో సహజీవనం చేస్తూ, తర తరాలుగా అడవినే నమ్ముకుని జీవనం గడుపుతున్న ఆదివాసి ప్రజానీకాన్ని, అడవి నుండి ఖాళీ చేసి, సహజ, ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు ధారా దత్తం చేసేందుకు కుటిల రాజనీతిని ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఒక ప్రక్కన మావోయిస్టులను దేశంలో నుండి ఏరిపారేస్తామని గొప్పలు చెబుతున్న పాలకులు, ఈనాడు ఇంకా మావోయిస్టులు ఉన్నారన్న నెపంతో అడవిలో ప్రశ్నించే శక్తులు లేకుండా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొల్లపల్లి రమేష్ పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి**




**చింతకాని, నవభూమి, మే 13:**కార్మిక, కర్షక, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక నమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర నమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చింతకాని మండల పార్టీ కార్యాలయంలో మార్గం శ్రీను అధ్యక్షతన జరిగిన పార్టీ మండల సమితి సమావేశంలో జితేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తయినప్పటికీ రైతాంగ, కార్మికవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించలేదన్నారు. భారత్ వెలిగిపోతుందని మోడీ మోసపూరిత నినాదాలు ఇచ్చి నాఏమీ వరగలేదన్నారు. ప్రపంచంలో 125 దేశాల్లో భారత్ 111వ స్థానంలో ఉందన్నారు. బీజేపీ మతం పేరుతో దేశ సమగ్రతను దెబ్బతీస్తూ అబద్దపు ప్రచారం చేస్తుందన్నారు. ఉగ్రవాదం దేశానికి పెను ప్రమాదం అని అది ఏ రూపంలో ఉన్నా తుద ముట్టించాల్సిందేనన్నారు.కమ్యూనిస్టు పార్టీ లేకుంటే హక్కులు సాధించబడేవి కావని యువజన విద్యార్థి, కార్మిక, కర్షక, మహిళా హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నిరంతరం పోరాడుతుందన్నారు. అన్ని గ్రామ,ప్రజా సంఘాల శాఖా సమావేశాలు పూర్తి చేసి త్వరలో మండల మహాసభ నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, మండలకార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు, జిల్లా సమితి సభ్యులు కూచిపుడి రవి, రాసాల మోహన్ రావు, మండల సహాయ కార్యదర్శులు దూసరి గోపాలరావు, అబ్బూరి మహేష్, నాయకులు అమర్లపుడి వెంకన్న, బొడ్డు కొండలరావు, తూములూరి రంగయ్య, శీను, ఏపూరి నర్సయ్య, చాట్ల బాబు, కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# నూతన తహసిల్దార్ వివేకను కలిసిన మెండి భాస్కర్



**బూర్గంపాడు మే 13 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల తహసిల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వివేకను మర్యాదపూర్వకంగా వేపల గడ్డ గ్రామానికి చెందిన ఆదివాస రాష్ట్ర నాయకులు మెండి భాస్కరు కలవడం జరిగింది. తాసిల్దార్ కు శుభాకాంక్షలు తెలియజేసి బూర్గంపాడు మండలంలో అభివృద్ధి పదంలో నడిపించాలని, విద్యార్థులు ప్రజలు అన్ని రకాల సర్టిఫికెట్ల కోసం వచ్చిన వారికి త్వరగా వారికి అందించే విధంగా కృషి చేయాలని, అక్రమ ఇసుక అక్రమ గ్రావెల్స్ ను అరికట్టించాలని తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, మండలంలో ఉన్న ఆదివాసుల పరిస్థితులను వేపలగడ్డ గ్రామ ప్రజల యొక్క పరిస్థితులు తహసిల్దార్ వివేక్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ వివేక్ మాట్లాడుతూ మండల అభివృద్ధి పథం విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేసేది లేదని అక్రమ ఇసుక అక్రమ గ్రావెల్ లను అరికట్టడంలో తమ వంతు ప్రయత్నం కచ్చితంగా చేస్తానని వారు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడి మృతి



**టేకులపల్లి మే 13 నవ భూమి ప్రతినిధి:** మోటర్ బైక్ పై వెళుతున్న భూక్య లక్ష్మణ్ ఎదురుగా అకస్మాత్తుగా వచ్చిన గేదెలను తెప్పించబోయి బైకు అదుపుతప్పి కింద పడిపోగా తీవ్ర గాయాలు అయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం లక్ష్మణ్ మృతి చెందాడు. టేకులపల్లి ఎస్సై తెలిపిన వివరాలు, లక్ష్మణ్ టేకులపల్లి మండలంలోని విద్యుత్ సబ్స్టేషన్ లో ప్రైవేట్ ఎలక్ట్రీషినర్గా పనిచేస్తున్నాడు. డ్యూటీ ముగించుకొని ఈనెల 7 వ తేదీన మోటర్ బైక్ పై బోడు నుంచి టేకులపల్లి వస్తుండగా, ఈ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన లక్ష్మణ్ వెంటనే కొత్తగూడెం ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మంగళవారం లక్ష్మణ్ మృతి చెందాడు. లక్ష్మణ్ తండ్రి బద్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
8 | హైదరాబాద్
బుధవారం
14,మే,2025

# ఓపెన్ కాస్ట్‌తో రామప్పకు ముప్పు



**వెంకటాపూర్-నవభూమి:** రామప్ప దేవాలయాన్ని ఎన్నిసార్లు చూసినా తనివి తీరదని, అద్భుతమైన శిల్పకళకు నెలవైన ప్రపంచ వారసత్వ కట్టడమున్న ప్రాంతంలో ఓపెన్‌కాస్ట్ గనులను ఏర్పాటు చేస్తామంటే ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోమని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం వెంకటాపూర్ మండలంలోని రామప్ప ఆలయాన్ని ఆమె సందర్శించగా ఆలయ అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్‌లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ మండపంలో ఈవో శ్రీనివాస్, అర్చకులు స్వామి వారి శేషవస్త్రాలను బహూకరించారు. అనంతరం మాట్లా డుతూ రామప్ప ఆలయానికి 5 కి.మీల దూరంలో ఓపెన్‌కాస్ట్ మైన్ ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తే కేసీఆర్ ఆ ప్రయత్నాన్ని 2012లోనే తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ ఓపెన్ కాస్ట్ ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. యునెస్కో గుర్తింపు పొందిన ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలోనే రామప్ప ఆలయానికి ప్రపంచ వారసత్వ హోదా తెచ్చుకున్నామని, ప్రస్తుత ప్రభుత్వం అప్పటి పనులను పెండింగ్‌లో పెట్టిందని, అందాల పోటీల నేపథ్యంలో పై మెరుగులు దిద్దుతున్నారన్నారు. రైతులు, ప్రజలు చనిపోతున్నా మంత్రి సీతక్క పట్టించుకోవడం లేదని, ప్రజలపై ప్రతిపక్షంలో ఉన్నప్పటి ప్రేమ అధికారంలోకి వచ్చాక లేదని విమర్శించారు. కొత్తగా ఒక్క స్కీం కూడా ఇవ్వలేదని, ఉన్న పింఛన్లు పెంచలేదని గత పదేళ్లలో చేసిన అభివృద్ధి తప్ప ఈ ఏడాదిన్నరలో కొత్తగా ఏమీ లేదన్నారు. దేశ సరిహద్దుల్లో ఒకవైపు యుద్ధం జరుగుతుంటే మన సీఎం అందాల పోటీలకు హాజరయ్యారని.. అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంపై లేదన్నారు.

## హైలెవల్ వంతెనకు నిధులు మంజూరు చేయిస్తా

### కొత్త గూడెం ఎమ్మెల్యే సాంబశివరావు





**గార్ల, నవభూమి,మే 13:** గార్ల సమీపంలోని పాకాల ఏటిపై హైలెవల్ వంతెన నిర్మాణం కోసం సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు చేస్తున్న నిరాహారదీక్షలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్త గూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు విరమింపజేశారు. మంగళవారం దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్ష పరులకు నిమ్మ రస మిచ్చి మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రతి వర్షా కాలంలో గార్ల, డోర్నకల్, మహబూబాబాద్, కురవి మండలాలకు చెందిన ప్రజలు రాకపోకలు సాగించలేక పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి హైలెవల్ వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు కు శక్తి మేరకు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈనెల 17న జిల్లా, మండల నాయకులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిసి వివరాలు అందిస్తామన్నారు. గత కొన్నేళ్లుగా హైలెవల్ వంతెన కోసం సిపిఐ పార్టీ సాగిస్తున్న పోరాటాలు అభినందనీయమని, ప్రజల అండదండలు ఎల్లవేళలా పార్టీకి ఉండాలని సాంబశివరావు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి, సహాయ కార్యదర్శి బి. అజయ్ సారధి, పెరుగు కుమార్,రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రాగం రమేష్, నాగేష్, సింగు రమేష్, ధూపాటి జనార్ధన్, మాగం లోకేష్, ఇరుగు వెంకటేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి వద్దన్న కొడుకు... ఆత్మహత్యకు పాల్పడ్డ తల్లి...!



**పెనుబల్లి, నవభూమి, మే 13:** పెళ్లి చేసుకునేందుకు కొడుకు నిరాకరించడంతో ఓ తల్లి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పెనుబల్లి బి సి కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. వి. ఎం. బంజర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బి. సి కాలనీ కి చెందిన తోట అంజమ్మ( 45)సోమవారం ఇంట్లో వున్న టాబ్లెట్లు మింగి మంగళవారం మృతి చెందింది. తన చిన్న కుమారుడు తోట హరికృష్ణకు వివాహం చేసేందుకు సంబంధాలు చూస్తున్నారు. హరికృష్ణ తనకు ఇప్పుడే పెళ్ళివద్దని పెళ్లికి నిరాకరించాడు. అంజమ్మ మాత్రం పెళ్లి చేసుకోవాలి అంటూ పట్టుబట్టింది. తాను పెళ్లి చేసుకోనని కరెంటు పనికి వెళ్తానని చెప్పాడు. దింతో మనస్థాపానికి గురై ఇంట్లో వున్న సుమారు 30టాబ్లెట్లను మింగింది. ఆపస్మారక స్థితిలో కింద పడివున్నా అంజమ్మను పెద్దకొడుకు వంశీ, హరికృష్ణ లు పెనుబల్లి ప్రభుత్వవైద్య శాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మం తరలించి చికిత్స చేస్తుండగా సోమవారం రాత్రి మృతి చెందింది. మంగళవారం వంశీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కలిసిన జిల్లా ఆర్యవైశ్య నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**తల్లాడ, నవభూమి, మే 13:** తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాపా అప్పయ్యను పరామర్శించడానికి వచ్చినటువంటి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని మర్యాదగాపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య నాయకులు వెమిసెట్టి నాగన్న, కేతేపల్లి భాస్కరరావు. ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ పరిస్థితి గురించి మరియు ప్రజలు బాగోగులు గురించి తల్లాడ లో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని మరియు తల్లాడలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 50 పడగల ఆసుపత్రి స్థాయికి పెంచాలని ఈ సందర్భంగా వారిని కోరడం జరిగింది. మరియు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన సీనియర్ నాయకులకి నామినేట్ పదవులు ఇవ్వాలని ఈ సందర్భంగా నాయకులు వారిని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం అతి త్వరలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన ఉపముఖ్యమంత్రి



**టేకులపల్లి మే 13 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండల పరిధిలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం శంకుస్థాపన చేశారు. ఆయన వెంట ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఉన్నారు. రూ. 2.46 కోట్ల వ్యయంతో ఈ విద్యుత్ సబ్టేషన్ నిర్మించనున్నారు. దీని నిర్మాణం పూర్తి అయితే మండలంలోని ముత్యాలంపాడు, పాత తండా, కొత్త తండా, రాంపురం, తావూరియా తండా, ఈర్యతండా, తడికలపూడి, కోక్యా తండా, పాత తడికలపూడి, లక్ష్మీపురం గ్రామాలకు మెరుగైన విద్యుత్తు సరఫరా కానుంది. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, డి ఆర్ డి ఓ విద్యాచందన, విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

◆ నియోజకవర్గ పరిశీలకులు బత్తిన శ్రీనివాసరావు





**సత్తుపల్లి, నవభూమి, మే 13 :** నియోజకవర్గం లోని 5 మండలాల, సత్తుపల్లి పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశం మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గం బత్తిన శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బూత్ లెవెల్ వరకు పటిష్ట పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సంస్థాగత నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను నాయకత్వంలోకి తీసుకొస్తామన్నారు. శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా సమావేశంలో పాల్గొన్నారు. సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం లో బత్తిన శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి బూత్ లెవెల్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు అన్ని కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా క్యాడర్ ను బలోపేతం చేస్తామన్నారు. మున్సిపాలిటీ లెవల్లో డివిజన్ల వారీగా అధ్యక్షులు నియమించి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. మండలాల్లోని గ్రామపంచాయతీ స్థాయిలో అధ్యక్షుడుని నియమించి పార్టీ బలోపేతం చేస్తామన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుకు దిశా నిర్దేశం ఆయన చేశారు.సత్తుపల్లి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ బలోపేతం గురించి నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీ నియామాకం గురించి పలు సూచనలు, సలహాలను డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లు ఇచ్చారు. పార్టీ కష్ట కాలం నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కీ, గెలుపు కోసం కృషి చేసిన పాత సీనియర్ కాంగ్రెస్ నాయకులకు సమూచిత స్థానం కల్పిస్తామని డాక్టర్ మట్టా దంపతులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్,భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు, డైరెక్టర్ లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చంద్రశేఖర్ రెడ్డి, పెనుబల్లి మండలం అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, తల్లాడ మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఐదు మండలాల ముఖ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతివారం 250 పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్

◆ జులై 15 తర్వాత పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలి ◆ ప్రతి పాడి పశువుకు ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగింగ్ కల్పించాలి ◆ ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 13:** ఇందిరా మహిళా డెయిరీ క్రింద జులై 15 తర్వాత ప్రతి వారం 250 పాడి పశువుల యూనిట్లు గ్రౌండ్ చేసేలా ప్రణాళిక రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పాడి రైతులకు పశువుల యూనిట్ గ్రౌండింగ్, ప్రస్తుతం ఎన్ని యూనిట్లు చేయాలి, ఎక్కడి నుండి కొనుగోలు చేయాలి వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ వర్షాకాలం జూలై 15 తర్వాత ప్రారంభించాలని అన్నారు. ప్రతి నెలా ఎన్ని పాడి పశువులు కొనుగోలు చేయాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. జూలై 15 నుంచి జనవరి వరకు 5 వేల యూనిట్ల పాడి పశువులను గ్రౌండ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందిరా మహిళా డెయిరీ సభ్యత్వం ఉన్న మహిళల్లో అనుభవం ఉన్న పాడి రైతులను గుర్తించామని, వీరిని భాగస్వామ్యం చేస్తూ పశువులు ఎక్కడి నుంచి కొనుగోలు చేయాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రతి వారం ఎక్కడి నుండి పాడి పశువులు కొనుగోలు చేయాలి, ఏ లబ్ధిదారులకు అందించాలి పకడ్బందీ షెడ్యూల్ రూపొందించాలని అన్నారు. మనం కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్యం స్థితిగతులు ముందుగానే పరీక్షించాలని, ప్రతి పాడి పశువుకు ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువులకు అవసరమైన మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, వీటి తయారీ కోసం నిరుపయోగంగా ఉన్న అసైన్డ్ ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పశువుల మేతకు అవసరమైన గడ్డి పెంపకానికి వినియోగించాలని తద్వారా పేద బలహీన వర్గాల రైతులకు కూడా ఆదాయం లభిస్తుందని అన్నారు.పాడి పశువుల మేత తయారు చేసేందుకు ఆసక్తి గల రైతులను గుర్తించి వారి భూములలో ఇతర పంటలు సాగు చేయకుండా అక్కడ పశువుల మేతను సాగు చేసేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామంలో నాలుగు నుంచి ఐదు ఎకరాల వరకు భూమి గుర్తించాలని అన్నారు. పాడి రైతులకు రవాణా ఖర్చుతో సహా అంచనా వేస్తూ తక్కువ ధరకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం 2 పాడి పశువులు ఉన్న లబ్ధిదారులకు మరో రెండు పశువులు అందించేందుకు ఎంపిక చేసే పక్షంలో వారికి షెడ్డు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి పాడి పశువుకు బీమా కల్పించేలా ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. పాడి పశువు, రవాణా, భీమా ఖర్చు ఎంత అవుతుందో పరిశీలించి వివరాలు అందించాలని, వీటి ప్రకారం యూనిట్ కాస్ట్ నిర్దేశించి సంబంధిత కార్పొరేషన్ల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. పాల ఉత్పత్తి వ్యాపారం, పశువుల కేర్ పై ఏపిఎం, డిపిఎం, సంబంధిత ఎంపీడీఓ లకు అవసరమైన శిక్షణ అందించాలని, రాబోయే వారం నుంచి వీటిని ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా రెండు రోజులలో పాడి రైతులకు చెల్లింపులు చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బీఎంసి, కలెక్షన్ పాయింట్ల ఏర్పాటుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. మన దగ్గర నుంచి విజయ డెయిరీ తప్పని సరిగా ఎంత పాలు కొనుగోలు చేస్తుందో స్పష్టమైన వివరాలతో ఒప్పందం చేసుకోవాలని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో పాల డిమాండ్ ఎంత ఉంది, ఎక్కడ సరఫరా చేయొచ్చు వంటి అంశాలను పరిశీలించి మార్కెటింగ్ ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, మైనార్టీ సంక్షేమ అధికారి డా. పురందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వలకు జాప్యం లేకుండా చర్యలు



**నాగర్‌కర్నూల్-నవభూమి :** రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకోవడంలో జాప్యానికి తావులేకుండా చర్యలు చేపట్టాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో 2024- 25 రబీకి వరి సేకరణ వరి ధాన్యం కొనుగోలుపై అధికారులతో కలెక్టర్ బదావత్ సంతోష్, శాసన మండలి సభ్యులు కూచకుళ్ల దామోదర్ రెడ్డి, శాసనసభ్యులు కూచకుళ్ళ రాజేశ్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, కశిరెడ్డి నారాయణ రెడ్డి, ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారో అధికారులు అడిగి తెలుసుకున్నారు. పారదర్శక పాలన అందించేందుకు ఈ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని తేమ శాతం రాగానే తూకం వేసి ధాన్యం విలువ తెలిసేలా, డబ్బుల విలువతో రసీదు కొనుగోలు కేంద్రంలోనే వారికి అందించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ధాన్యం సేకరణను ప్రతిష్టాత్మకంగా భా వి స్తూ, ఏ చిన్న పొరపాటు ఉండకుండా జా గ్రత్తలు తీసుకోవాలని అధికారులను సూ చించారు.ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్ర భుత్వం అదనంగా రూ. 500 చొప్పున బో నస్ అందించనుంది తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సన్న ధాన్యంలో దొడ్డు రకం వడ్లు కలువకుండా పకడ్బందీ చర్య లు చేపట్టాలని, వేర్వేరు కేంద్రాల ద్వారా వీటిని కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. ఎవరైనా రైతును మోసగించేందుకు, నష్టపర్చేందుకు ప్రయత్నిస్తే అలాంటి వారిని ఎంతమాత్రం ఉపేక్షించవద్దని, అవసరమైతే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు సరిపడా సం ఖ్యలో సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్‌కు సూచించారు. జిల్లాలోని శాసన సభ్యులు తమ నియోజక వర్గంలో వరి ధాన్యం కొనుగోలులో తలెత్తుతున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రైస్ మిల్లు యజమానులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్, డీఆర్‌డీవో చిన్న ఓబులేసు, పౌర సరఫరా శాఖ మేనేజర్ రాజేందర్,జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి సమీక్ష పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి జూపల్లి కృ ష్ణారావు అధికారులు, నియోజకవర్గస్థాయి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమీ క్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా ఇండ్ల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## ఇల్లందు ఏరియాలో విస్తృతంగా పర్యటించిన సింగరేణి సంస్థ సీ. ఎం.డి. బలరామ్






**కొత్తగూడెం / ఇల్లందు,మే 13 నవభూమి ప్రతినిధి:** ఇల్లందు ఏరియాలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఆయన తో పాటు సంస్థ డైరెక్టర్ (ఈ %డ% ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (పిపి మరియు పా) కె వెంకటేశ్వర్లు, డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్ వి సూర్యనారాయణ, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముందుగా కోయగూడెం ఓ.సి. వ్యూ పాయింట్ వద్ద బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ తదితర అంశాల పై అధికారులతో సమీక్షించారు. తరువాత, జీఎం కార్యాలయములో అన్ని విభాగ అధిపతులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి, నూతన జెకే కోల్ మైన్ ఉపరితల గని వద్ద పని ప్రదేశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనుల పురోగతి పై ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా చెర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రణాళికా బద్ధంగా ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, బొగ్గు ఉత్పత్తితో నాణ్యతకు రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా యస్ ఓ టూ జి.యం రామస్వామి, ప్రాజెక్ట్ ఆఫీసర్, కృష్ణ మోహన్ రావు, డి.జి.యం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం సివిల్ రవి కుమార్, సూపరింటెండింగ్ సర్వే అధికారి రమా మూర్తి, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పాలకుర్తి నవభూమి మే 13:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి మంగళవారంకళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను రూ. 56 లక్షల 68 వేల 704 విలువైన చెక్కులు లబ్దిదారులకు అందజేశారు.ఈ పంపిణీ లో పెద్దవంగర మండలానికి చెందిన వివిధ గ్రామాల 19 మంది లబ్దిదారులకు రూ. 19,02,204 రూ విలువైన కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ పథకాల మద్దతుతో పేద కుటుంబాలకు చెందిన యువతుల పెళ్లి ఖర్చులకు ప్రభుత్వం నుండి సహాయం అందుతుంది.కళ్యాణలక్ష్మి (హిందూ, బౌద్ధ, ఇతర ధర్మాల వారికి షాదీ ముబారక్ ముస్లిం మైనారిటీలకు పథకాలు పేద వర్గాల మహిళల గౌరవమైన జీవితానికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం, క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 111 మంది లబ్దిదారులకు, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 37,66,500 రూ..చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా పంపిణీ చేశారు. ఈ నిధులు వైద్య చికిత్స, విద్యా సహాయం, ఇతర అత్యవసర అవసరాలకు అవసరమైన లబ్దిదారులకు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు బలాన్ని ఇస్తున్నాయి. నా నియోజకవర్గంలోని ప్రతి అర్హ లబ్దిదారునికి ఈ పథకాల లాభాలు చేరేలా నిత్యం కృషి చేస్తాను.ప్రజల సంతోషమే నా ప్రోత్సాహం, అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులకు, సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, గ్రామస్తులకు ఎమ్మెల్యే గారు కృతజ్ఞతలు తెలిపారు. లబ్దిదారులు కూడా తమ అభినందనలతో ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు, బ్లాక్ అధ్యక్షులు, వివిధ మండల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## బక్రీద్ ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**కొత్తగూడెం మే 13 నవభూమి ప్రతినిధి :** వచ్చే నెల 7 వ తేదిన బక్రీద్ పండుగ సందర్భంగా అందరు స్వేచ్ఛగా ఎలాంటి గొడవలు జరగకుండా, హిందూ, ముస్లిం పెద్దలతో పీస్ కమిటి సమావేశం వన్ టౌన్ లో మంగళవారం డి ఎస్పీ ఎస్కె రహ్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 2టౌన్ ఇన్స్పెక్టర్, టీ. రమేష్ కుమార్, 1టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. కరుణాకర్, ముస్లిం పెద్దలు హాజరైనారు



నవభూమి
www.navabhoomi.in
9 హైదరాబాద్ బుధవారం 14,మే,2025

# తరుగు దోపిడీని అరికట్టాలి



గద్వాల- నవభూమి : ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్మాలంటే మార్కెట్‌లో తమను నిండా ముంచుతున్నారని రైతు లు ఆగ్రహం చెందారు. తరుగు పేరు తో నిలువునా ముంచుతున్నారని ధ్వజమెత్తారు. సోమవారం జోగుళాంబ గద్వాల కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నేత కుర్వ పల్లయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేత నాగర్‌దొడ్డి వెంకట్రాములు, 20మంది రైతులు బైఠాయించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో తాము తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు, అధికార పార్టీ నాయకులు తమను దగా చేస్తున్నారని కన్నెర్ర చేశారు. తరుగు పేరుతో క్వింటాకు రెండున్నర కిలోలు తీస్తూ రైతులను నిలు వు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం బీఆర్ఎస్‌వీ నేత పల్ల య్య మాట్లాడుతూ జిల్లాలో 69 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏ ర్పాటు చేశారని, ప్రతి సెంటర్‌లో నిర్వాహకులతో కాంగ్రెస్ నా యకులు కుమ్మక్కై దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతు లు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంతోపాటు, ప్రతి రైతుకూ అవసరమైన గన్నీ బ్యాగులు సరఫరా చేయాలని డి మాండ్ చేశారు.ఈ విషయంపై గతంలో పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలి తం లేదని దుయ్యబట్టారు. వాస్తవంగా కేంద్రాల్లో బస్తాకు 40 కేజీ లు, బస్తా బరు వు మాత్రమే తూకం వేయాలని ఆదేశాలు ఉన్నా.. అవేమీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాగే వెంటనే గన్నీ బ్యా గులు ఇచ్చి కల్లాల్లో రైతులు తెచ్చిన ధాన్యా న్ని తూకం వేయాలని డిమాండ్ చేశారు.

## ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె ఖయ్యూం




కొత్తగూడెం:మే 13 నవభూమి ప్రతినిధి: మే 15 నుండి 18 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి లో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం లోని రామవరం పట్టణం నందు విట్టల్ రావు మెమోరియల్ ఆఫీస్(విఎంఎ) నందు సమావేశం ఏర్పాటు చేయడమైనది. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె ఖయ్యూం పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేయాలని ,ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని, దేశవ్యాప్తంగా ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ,2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. యువజన హక్కుల కోసం యువత మార్పు కోసం యువత పనిచేయాలని మే 15 చలో తిరుపతి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మజ్జిగ రణధీర్, ఎస్.కె రసూల్, బానోతు శ్రీనివాస్, ఎన్. విజయరాజ్, నాగరాజు, ఎస్.కె సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యునిస్టు పార్టీ స్ఫూర్తి శిఖరం ఆళ్ల గురు ప్రసాద్

### ఘన నివాళి అర్పించిన దొండపాటి వాసు

### సామాజిక ఉద్యమ కారులు వేల్పుల,మోదుగు



జూలురుపాడు, మే 13 (నవభూమి ప్రతినిధి) :భారత కమ్యునిస్టు పార్టీ (సి పి ఐ) రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు,పేరెన్నికగన్న ప్లీడర్ ఆళ్ల గురు ప్రసాద రావు నేటి భద్రాద్రి జిల్లా,ఆనాటి కొత్తగూడెం తాలూకా కేంద్రంగా కమ్యునిస్టుపార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసి పేద ప్రజల పక్షాన పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కమ్యునిస్టు పార్టీకి స్ఫూర్తి శిఖరమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాస రావు (వాసు) కొనియాడారు. మంగళవారం జిల్లా కేంద్రం లో గల కొత్తగూడెం క్లబ్ వేదికగా సి పి ఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆళ్ల గురు ప్రసాద రావు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లీడర్ గా పేద ప్రజలకు న్యాయ సేవలు అందించి ఆదుకున్నారు. వృత్తి పట్ల నిబద్ధత,అకింత భావం కలిగిన వ్యక్తి అని ఆళ్ల సేవలను కొనియాడారు.ఆయన మృతికి సంతాప సూచకంగా జిల్లా ఫుల్ కోర్టు ఆయనకు ఘనంగా నివాళి అర్పించటమే అందుకు నిదర్శనం అన్నారు.ఆయన జీవితంలో ఎన్నో ఎత్తు పల్లాలను, ఆటు పోట్లు ఎదుర్కొన్నా స్థిత ప్రజ్ఞత ప్రదర్శించి నిలకడగా ఉండి తొంబై ఏళ్లు పరి పూర్ణంగా జీవించారని అన్నారు. ఈ కార్య క్రమంలో వాసు తో పాటు తెలంగాణ ఉద్యమ కారులు వేల్పుల నరసింహారావు, సామాజిక వేత్త,మాదిగ జే ఏ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు ఘన నివాళి అర్పించారు.వారితో పాటు పాత్రికేయులు మోదుగు ప్రభాకర్,షేక్ సిద్దిక్, మోదుగు ఆదమ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి :అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్



కొత్తగూడెం మే 13 నవభూమి ప్రతినిధి: ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి అని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి పాల్వంచ మండలం రెడ్డిగూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫర శాఖ అధికారులతో కలిసి సందర్శించి,ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని సూచించారు.త్రాగునీరు టెంట్, తూకపు,తేమ యంత్రాలు,గన్ని బ్యాగ్స్,టార్పాలిన్‌లు, అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించాలని,ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని,అన్ని రకాల రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు,తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన

# అందించేందుకు పటిష్ట కార్యాచరణ

◆ పిల్లల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం మనకు లభించింది ◆ దివ్యాంగులలో ఆత్మ స్థైర్యం నింపేలా భవిత కేంద్రాలలో శిక్షణ అందించాలి ◆ ఖమ్మం హార్వెస్ట్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మంనగరం, నవభూమి, మే 13: ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం ఖమ్మం హార్వెస్ట్ స్కూల్ లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు మొదటి విడతలో మే 13 నుంచి మే 17 వరకు 5 రోజుల పాటు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లైఫ్ స్కిల్స్, లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాలపై హార్వెస్ట్ పాఠశాల వద్ద 453 గణితం, సోషల్ 436, ఇంగ్లీష్ 326 మంది టీచర్లకు, 168 మండల స్థాయి రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీలు 62 మందికి శిక్షణ అందిస్తున్నట్లు విద్యా శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తిలో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. విద్య ద్వారా వేల సంవత్సరాలుగా ఉన్న అసమానతలను తగ్గించే అవకాశం ఉందని, విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగు అవుతాయని అన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని, తన చిన్నతనంలో కూడా 7వ తరగతి చదివే సమయంలో విజయలక్ష్మి అనే టీచర్ తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ కారణంగానే తాను నేడు ఐఏఎస్ అధికారి స్థాయికి ఎదగడం జరిగిందని అన్నారు. సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని, విద్యార్థులను మంచిగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఆంగ్ల భాష పరిజ్ఞానం ద్వారా మన విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రపంచంలో సులభతరంగా ప్రదర్శించేందుకు అవకాశం ఉంటుందని, ప్రపంచ స్థాయి అవకాశాలు మన విద్యార్థులకు చేరువ అవుతాయని అన్నారు. గత సంవత్సరం 34 పాఠశాలల్లో ఉన్న 3 నెలల సమయంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి వీటిని ఐఎఫ్‌పి ప్యానల్స్ అందుబాటులో ఉన్న 100 పాఠశాలలకు విస్తరించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు ఆంగ్లం నేర్పిస్తున్న అంశంపై తల్లిదండ్రులకు సమాచారం అందించాలని, పిల్లలకు మంచి కంటెంట్ అందాలని, అవసరమైన పరికరాలు, స్పీకర్లు సమకూర్చుకోవాలని, ప్రతి రోజూ అరగంట సమయం స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు పిల్లలకు జరగాలని అన్నారు. భవిత సెంటర్ వద్ద అవసరమైన పరికరాలను అందుబాటులో పెడుతున్నామని, దివ్యాంగులకు అనుకూలంగా టాయిలెట్స్ ఏర్పాటు చేశామని, రవాణా ఇబ్బందులు ఉన్న 20 భవిత సెంటర్ల వద్ద విద్యార్థుల కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దివ్యాంగ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యేందుకు అవసరమైన పరికరాలను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. దివ్యాంగులు స్వతంత్రంగా సమాజంలో బ్రతికేలా వారిలో ధైర్యం నింపే విధంగా భవిత కేంద్రాలలో శిక్షణ అందించాలని అన్నారు. దివ్యాంగులు తమ శక్తిని తెలుసుకునేలా ప్రోత్సహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని నిరుత్సాహపరిచేలా ప్రవర్తించవద్దని అన్నారు. ప్రేమతో దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అవుతూ వారికి శిక్షణ అందించే ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, విద్య బోధన మెరుగు పరిచేందుకు అవసరమైన మౌలిక వస్తువుల కల్పన, ఇన్ ఫ్రా సృష్టికి జిల్లా యంత్రాంగం తరుపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, సిఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి కుమార్, ఎంఐఎస్ రామకృష్ణ, హార్వెస్ట్ స్కూల్ కరస్పాండెంట్ రవి మారుతి, ప్రిన్సిపాల్ పార్వతి రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### యువ వికాసం దరఖాస్తుల


# పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలి

### కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం మే 13 నవభూమి ప్రతినిధి: నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా లో రాజీవ్ యువ వికాసం,ఇందిరమ్మ ఇండ్లు, జల్ సంచయ్ జెన్ భాగి దారి అమలు పై ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి సంబంధిత అధికారులతో టెలికాన్ఫిడెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన వారి జాబిత రూపొందించాలన్నారు.పరిశీలన పూర్తి అయిన దరఖాస్తులను ట్రైబల్,ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీ కార్పొరేషన్ వారీగా విభజించాలన్నారు. విభజించిన దరఖాస్తులను బ్యాంక్ అధికారుల పరిశీలన నిమిత్తం అందించాలన్నారు.రాజీవ్ యువ వికాసం అర్హుల జాబితా లో ఒంటరి మహిళలు, వితంతువులు,దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం మండల ప్రత్యేక అధికారులు జాబితాను బ్యాంకు అధికారులకు అందించాలన్నారు. బ్యాంకర్లు సమన్వయంతో ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఆదాయ ధ్రువీకరణ పత్రం,శాశ్వత డ్రైవింగ్ లైసెన్సు,పట్టాదారు పాస్ పుస్తకం, సదరం సర్టిఫికెట్ తదితర ధ్రువపత్రాలను తప్పనిసరిగా పరిశీలించి, దరఖాస్తుదారుల యొక్క సిబిల్ స్కోర్ ఆధారంగా అర్హులను ఎంపిక చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన యూనిట్ల కేటాయింపు ఉంటుందని, గ్రామంలో ఒక యూనిట్ కు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించాలని,ఆ కార్పొరేషన్ల అధికారులను ఆదేశించారు. గ్రామం,మండల,మున్సిపల్ స్థాయిలో వచ్చిన దరఖాస్తులు 50,000 నుండి 5 లక్షల వరకు విడివిడిగా నివేదికలు అందించాలన్నారు. మండల కమిటీ నుంచి వచ్చిన జాబితా అనంతరం మే 21 నుండి 30 వరకు జిల్లా స్థాయి కమిటీ పరిశీలన తరువాత అర్హులైన వారికి ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న మంజూరు పత్రాలు అందజేయు విధంగా ప్రణాళికల రూపొందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు.ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకు గాను ఇప్పటికే మొదటి విడతలో మండలానికి ఒక గ్రామపంచాయతీ ఎంపిక చేసి ఉన్నారని మిగిలిన గ్రామపంచాయతీలలో లబ్ధిదారుల అర్హుల జాబితా క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ వద్దకు వచ్చిన జాబితాను సంబంధిత మండలాల ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్ల కు అందజేసి వారు స్థానికంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు,పంచాయతీ సెక్రటరీల తో సమన్వయం పరచుకొని ఉన్న జాబితాలో పేదల్లో నిరుపేద వారిని గుర్తించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. జాబితాలో పేరు లేని ఎవరైనా నిరుపేదలు ఉంటే వారి పేర్లు కూడా జత పరిచి అర్హుల జాబితా తయారు చేసి స్థానిక శాసనసభ్యులు సహకారంతో జాబితా రూపొందించాలని అన్నారు.జల్ సంచయ్ జెన్ భాగి దారి అమలులో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతున్నామన్నారు. రాబోయే వర్షాకాలంలో ప్రతి నీటి బొట్టు ను ఒడిసిపట్టే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు.చేపట్టిన ప్రతి ఇంకుడు గుంత ఫోటోలను జె ఎస్ జె బి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని,దేశంలో ఇంకుడు గుంతల నిర్మాణంలో మన జిల్లా మొదట స్థానానికి చెరువులో ఉందని,మొదటి స్థానం పొందిన వారికి రెండు కోట్ల రూపాయల బహుమానం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.దీనిలో భాగంగా ఫామ్ పౌండ్స్ కూడా పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడుతున్నామని నిన్న ఒక్కరోజే 230 పామ్ పౌండ్స్ కి మార్కింగ్ చేయడం జరిగిందన్నారు. రాబోయే వర్షాకాలంలో ఏ ప్రభుత్వ కార్యాలయాల్లో, అంగన్వాడి కేంద్రాల్లో,వసతి గృహాల్లో ఎక్కడ కూడా వర్షపు నీరు నిలవకుండా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఎకరాకు రూ.60 లక్షలు చెల్లించాలి




ఊటూర్-నవభూమి: ఎకరాకు రూ.60 లక్షలు చెల్లించాలని, కోల్పోయే భూమికి బదులు మరోచోట భూము లు కొనుగోలు చేసి ఇవ్వాలని, అలాగే కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులు డిమాండ్ చేశారు. ఎత్తిపోతలలో భాగంగా భూసేకరణ సర్వే పూర్తి చేసిన గ్రామాల్లో సోమవారం నారాయణపేట ఆర్డీవో రాంచందర్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఊటూర్ మండలం బాపురం, తిప్రాస్‌పల్లి, పులిమామిడి, జీర్ణహల్లి, పెద్దపొర్ల గ్రామాల్లోని సభలకు సంబంధిత శాఖాధికారులు హాజరయ్యారు. ముందు గా ఓపెన్ కెనాల్, పైపులైన్, సంప్‌హౌస్, విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణాల్లో భూములు కోల్పోయే రైతుల వివరాలను గ్రామసభలో చదివి వినిపించారు. ఈ సందర్భం గా ఆర్డీవో మాట్లాడుతూ ఎత్తిపోతల్లో భాగంగా భూత్పూర్ రిజర్వాయర్ ద్వారా ఊటూర్ పెద్ద చెరువు, నారాయణపేట మండలం పేరపళ్ల జాయమ్మ చెరువుకు సాగునీరు అందించేందుకు సర్వే పూర్తి చేశామని తెలిపారు.సర్వేపై రైతులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రాజెక్టు నిర్మాణంలో భా గంగా భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అం దించి ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వే పూర్తి చేయడంతో కొలతల్లో తేడాలు ఉన్నాయని, రీ సర్వే చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సర్వే పూర్తయి రెండు నెలలు గడుస్తున్నా పరిహారం చెల్లింపు విషయాన్ని ప్రభుత్వం చెప్పడం లేదని, మరో నెల రోజు ల్లో వానకాలం పంట సాగుకు పొలాలను సిద్ధం చేయాల్సి ఉందన్నారు. అధికారులు భూ సేకరణ చేపడితే పెట్టుబడులు నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో తాసీల్దార్ చింత రవి, ఇరిగేషన్ ఫేజ్ -1, ఫేజ్-2 డీఈలు చేతన్, వెంకటరమణ, ఏఈఈ సురేశ్, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్రారెడ్డి, ఆర్ఐ, ఏవో పాల్గొన్నారు.

## రాష్ట్ర అటవీ విజిలెన్స్ అధికారి పర్యటన



జూలురుపాడు, మే 13 (నవభూమి ప్రతినిధి) :జూలురుపాడు అటవీ రేంజ్ లో ఏర్పాటు చేసిన మారు జాతి మొక్కల ప్లాంటేషన్ ను రాష్ట్ర అటవీ విజిలెన్స్ డి ఎఫ్ ఓ ముకుందరెడ్డి మంగళవారం పరిశీలించారు.గుండెపూడి సెక్షన్,రాజారావుపేట, వినోబానగర్ బీటు నందు మొత్తం 42 హెక్టార్లలో నాటిన మారుజాతి మొక్కల ప్లాంటేషన్ ను సందర్శించారు. మొక్కల పెరుగుదల, పెరిగిన మొక్కల శాతం పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఎలాంటి అగ్ని ప్రమాదాల వలన ప్లాంటేషన్ కు నష్టం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించినారు.ఈ కార్యక్రమం లో ఎఫ్ ఆర్ ఓ ప్రసాద రావు,గుండెపూడి డి ఆర్ ఓ నాసూర్ బీ,అటవీ శాఖ సిబ్బంది సలీం,రహీం,రేఖా పాల్గొన్నారు.

## గన్నీ బ్యాగుల కొరతపై కలెక్టర్ సీరియస్



నవాబ్‌పేట-నవభూమి: మండలంలోని వివిధ గ్రామాల్లో ఏ ర్పాటు చేసిన ధాన్యం కొనుగో లు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, లారీల కొరతపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవా రం నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన గన్నీ బ్యాగుల కొరతతో అన్నదాతల పడిగాపులు..అనే కథనానికి కలెక్టర్ విజయేందిర బోయితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు స్పందించారు. కలెక్టర్ ఆదేశానుసారం డీఎస్‌వో శ్రీనివాస్, నవాబ్‌పేట తాసీల్దార్ శ్రీనివాస్, ఏపీఎం జీవరత్నం నవాబ్‌పేట, కొల్లూరు, లింగంపల్లి, చౌడూర్‌లో ధాన్యం కేంద్రాలను పరిశీలించారు.డీఎస్‌వో ఆయా కేంద్రాల వద్ద పరిస్థితులను పరిశీలించి, రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడారు. గన్నీ బ్యాగుల కొరత ఉందని రైతులు, నిర్వాహకులు తెలపడంతో నవాబ్‌పేటకు 11వేల బ్యాగులు, గురుకుంటకు 11వేలు, చౌడూర్‌కు 11వేల బ్యాగులు తెప్పించి అందజేశారు. అలాగే కొల్లూరు, లింగంపల్లి కేంద్రాలకు ధాన్యం లిఫ్టింగ్ చేసేందుకు లారీలు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా డీఎస్‌వో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి కొరత ఏర్పడిన తక్షణమే తమకు సమాచారం అందజేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కొనుగోల్‌మాల్.. బినామీ రైతుల పేరుతో కొంటున్న ధాన్యం



గద్వాల-నవభూమి: ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంట దళారుల పాలు కా కుండా ఉండాలన్న ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కొనుగోలు కేంద్రాల ఏ ర్పాటుకు శ్రీకారం చు ట్టింది. దీంతో మధ్యవర్తులను నమ్ముకోకుండా నేరుగా సెంటర్లకు పంట ఉత్పత్తులను తరలించి విక్రయించి కర్షకులు మద్దతు ధర పొందేవారు. ఈ క్ర మంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా సెంటర్ల నిర్వాహకులతోపాటు మిల్లర్లు, దళారులకు ఆదాయ వనరులుగా మారాయి. కొందరు కేంద్రాల నిర్వాహకులతో కు మ్మక్కై వారు పంట పండించకున్నా.. పండిచినట్లు ఇతరుల పేర్ల మీద ఉన్న భూమి పాస్‌పుస్తకాల ఆధారంగా ధాన్యం విక్రయాలు కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా గద్వాల, కేటీదొడ్డి మండలాల్లో విక్రయాలు ఎక్కువగా జరుగుతున్నట్లు సమాచారం.ఈ విషయం అధికారులకు తెలిసినా.. అమ్యామ్యాలకు ఆశపడి తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలపై రైతులు ఫిర్యాదు చేస్తేనే తప్పా అధికారులు సెంటర్ల వైపు కన్నెత్తి చూడడం లేదు. తమకు గన్నీ బ్యాగులు ఇవ్వమంటే లేవని చెబుతూనే కర్ణాటక నుంచి రాత్రికి రాత్రే కేంద్రాలకు అక్రమంగా తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారట. శనివారం కేటీదొడ్డి మండ లం కొండాపురం రైతులు ఐకేపీ సెంటర్‌కు తాళం వేసి నిరసన తెలియజేశారు. ఈ ఘటన మరువక ముందే గద్వాల మండలం కొత్తపల్లి, రేకులపల్లి కొనుగోలు సెంటర్లలో అక్రమాలపై అధికారులకు ఆలస్యంగా ఫిర్యాదులు అందాయి. దీంతో అప్రమత్తమైన 'అధికారులు చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న' చందంగా అదనపు కలెక్టర్ ఆదేశాలతో సెంటర్లను తనిఖీ చేయడానికి సిద్ధమయ్యారు. సెంటర్లల్లో తవ్వే కొద్దీ అక్రమాలు బటయపడుతున్నా చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.మన రైతులకు అన్యాయంజోగుళాంబ గద్వాల జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో గోల్‌మాల్ జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కర్ణాటక ప్రాంతంలో రైతులు మార్కెట్, బయట ధాన్యం విక్రయిస్తే మద్దతు ధర రూ.1,900 నుంచి రూ.2,100 మాత్రమే లభిస్తుంది.